

తుపాన్ ప్రభావిత ప్రాంతాలలో ఎంపీడీఓ పర్యటన

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలో తుపాన్ వల్ల కలిగిన సమస్యలను ఎంపీడీఓ ప్రేమ్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించి గుర్తించారు. మంగళవారం మాంబేడు ఏఏడబ్ల్యూలో ఆయన పర్యటించారు. వర్షాలకు పూర్తిగా నాని ఉరుస్తున్న ఇండ్లను గుర్తించి వారికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూస్తానని, అర్హత కలిగిన వారికి పక్కా గహాలు మంజూరు చేయిస్తామని తెలిపారు. మండలంలోని నక్కలంపల్లి, పచ్చికాపల్లం గ్రామాల్లో పర్యటించి తుపాను పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈవో అండ్ పిఆర్‌డి పురుషోత్తం, సచివాలయం డిడిఓ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పాల్గొన్నారు.



- పొంగిపొరలిన 'కుశస్థలి'
- పలు ప్రాంతాలు జలమయం
- వేగంగా సహాయక చర్యలు
- నీటి మునిగిన పంటలు
- వరికి తీవ్రనష్టం



మిచౌంగ్ ప్రతాపం

నిండామునిగిన రైతాంగం

ప్రజాశక్తి- నగరి

మిచౌంగ్ తుపాను ప్రభావంతో శనివారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఎడతెరపి లేకుండా గాలులతో కూడిన జోరువర్షం కురిసింది. నగరి మండలంలో 309.2 మిల్లీ మీటర్ల వర్షం నమోదు కాగా, విజయపురంలో 278.8, నింద్రలో 226 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షం అధికంగా ఉండటంతో తాకిడికి పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కన్షాపురం డ్యాం గేట్లు తెరిచిన కారణంగా కుశస్థలి నదిలో నీరు పొంగి పొర్లింది. ముందస్తు జాగ్రత్తగా కీళపట్టు లోతట్టు వంతెనకు ఇరువైపులా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉయ్యాలకాలువ పొంగి పొర్లడంతో టీఆర్.కండ్రిగ ఇందిరమ్మ కాలనీ, కాకవేడు ఏఏడబ్ల్యు, సాయినగర్, అశోక్‌ఈ నగర్ ప్రాంతాలు జలమయమయ్యాయి. తడుకుపేట శెట్టిగుంట ఎస్టీ కాలనీలో నివాసాలలోకి నీరు చేరింది. వారికి వైస్‌ఎంపీపీ కన్నియప్ప, స్థానిక నాయకుడు రాజేంద్ర ఆహారం పొట్లాలను అందించి భరోసా కల్పించారు. కీళపట్టు చెరువు పొంగి పొర్లడంతో నలుగురు రైతులకు చెందిన 14 ఎకరాల వరిపంట నీట మునిగింది.

బాధితులకు సహాయం చేసిన గాలి భానుప్రకాష్



తుపాన్ ప్రభావంతో నగరి రూరల్ మండలం క్రిష్ణరామాపురం ఏఏడబ్ల్యు నీటమునిగిన ఇండ్లను నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పరిశీలించారు. అనంతరం బాధితులతో మాట్లాడి తన వంతు సహాయ చర్యలు చేపట్టారు. మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన నగరి రూరల్ మండలం వేలావడి ఎస్టీ కాలనీలో పర్యటించి బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

మంత్రి ఆదేశాలతో సహాయక చర్యలు

నియోజకవర్గంలో తుపాను బాధిత ప్రాంతాల్లో మంత్రి ఆర్కేరోజా ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు యుద్ధ ప్రాతిపధిక సహాయక చర్యలు ప్రారంభించారు. మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీ భార్గవి తుపాను బాధిత ప్రాంతాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మున్సిపల్ పరిధి చింతలపట్టెడ ఎస్టీ కాలనీలో పర్యటించి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రోజా ఛారిటబుల్ ట్రస్టు ద్వారా 60 కుటుంబాల వారికి 5 కేజీల బియ్యం, నూనె, కంది పప్పు, కూరగాయలు పంపిణీ చేశారు. ఎం.కొత్తూరు ఎస్టీ కాలనీలో 20 బాధిత కుటుంబాలకు నిత్యావసర సరకులు అందించారు. కౌన్సిలర్లు దయానిధి, అమర్, వైస్ ఎంపీపీ కన్నియప్ప, డిల్లి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, వేలాయుధం, రవి, నరసింహులు, చంద్రకళ, దాముునాయుడు, ట్రాన్స్‌కో డీఈ, ఏఈ పాల్గొన్నారు.

పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి : మధుసూదన్ రెడ్డి

కార్వేటినగరం: తుపాను వల్ల పంట పొలాలలో చేరిన నీటిని వెంటనే బయటకు వెళ్లేలా కాలువలు తీయాలని వ్యవసాయ అధికారుల సలహాలను పాటించాలని జిల్లా ఉద్యాన అధికారి మధుసుధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొటార్వేడు. కేఎం పురం గ్రామాల్లో పర్యటించి వర్షపు నీటినితో నిండిన పంట పొలాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో నిలిచిన నీటి గాడులు తవ్విబయటకు తీయాలని సూచించారు. పొలంలో నీరు నిల్వాలు ఉండటం వల్ల ఎండు తెగులు ఆసించకుండా సీ.సీ 38/2ను మొక్క మొదల్లో పోయాలని సూచించారు. వాలిపోయిన మొక్కలను నిలబెట్టి తగు జాగ్రత్తలు పాటించి పంట నష్టాన్ని అరికట్టవచ్చన్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలు మొలకులు రాకుండా సూచనలు, సలహాలను తీసుకోవాలని పేర్కొన్నారు. హెచ్ఎ వెంకటేష్, సర్పంచ్ శీలారాణి, వీఆర్వో బాబురెడ్డి పాల్గొన్నారు.

వరికి తీవ్రనష్టం- నేలవాలిన కంకులు

సోమల: మండలంలో తుపాను కారణంగా రెండు రోజులపాటు కురిసిన వర్షం వల్ల అనేక ప్రాంతాలలో వరి పైరుకు తీవ్రనష్టం కలిగింది. దీంతో పంట కోసి ఇంటికి చేర్చుకుందామనుకున్న రైతుకు తీవ్ర నిరాశ మిగిలింది. తుపాను కారణంగా ఎడతెరిపిలేని వర్షం కురవడంతో మండలంలో అధికశాతం రైతులు వరిని కష్టించి పండించారు. పంట చేతికి వస్తే తమ కష్టాలు తీరుతాయని ఆశిస్తున్న సమయంలో కురిసిన వర్షం రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. అధిక శాతం కోత దశలోని వరి పైరు ఉంది, వర్షం కారణంగా పంట పొలాలలోనే నేలకు ఒరిగిపోవడంతో పంటను కోయలేక అలాగే వదిలి వేయలేక రైతులు ఇబ్బందులు పడ్డారు. నేలఒరిగిన పైరు పొలాల్లో నిలిచిన నీళ్ల వల్ల మొలకెత్తి వడ్లు పనికిరాకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి పంటనష్టం ఎంత మేర జరిగిందో పరిశీలించి తమకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.





ఎస్ఆర్ పురం: గత మూడు రోజులు కురుస్తున్న వర్షానికి వరి, మిరప, చెరుకు, పూల తోటలు నీట మునిగి పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాపిరెడ్డిపల్లికి చెందిన హరిబాబు, రాజేంద్రయ్య అనే రైతులకు చెందిన సుమారు 5 ఎకరాల వరి పంట కోతకు వచ్చిన సయమంలో నీట మునగడంతో సుమారు రెండు లక్షల పైన నష్టపోయామని రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. పోతనపల్లి గ్రామంలో కౌలు రైతు సెల్వరాజ్ సుమారు ఎకరా చామంతి తోట నాటారు, చామంతి, బంతి పూలతోట నీట మునిగాయని, రూ.50వేలు నష్టపోయామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నష్టపోయిన పంటకు ఆర్థిక సహాయం అందించాలని రైతుల కోరారు అలాగే పాతపాలెం, జిఎంఆర్ పురం, పాపిరెడ్డి పల్లె వాగుల్లో ఉధృతంగా ప్రవహిస్తుండంతో సుమారు 15 గ్రామాలకు పైగా రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఎస్ఆర్‌పురం తహశీల్దారు బేన్ను రాజు, ఎంపీడీవో కష్ణయ్య, ఇరిగేషన్ ఏఈ భాస్కర్ రాజు, పోలీస్ సిబ్బంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే వాగులు వద్ద వీఆర్ఏలు, పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.



ఎస్ఆర్ పురం: తుపాన్ నేపథ్యంలో సోమవారం కురిసిన వర్షాలకు ఎస్ఆర్ మండలంలోని ఎస్ఆర్ పురం. పాతపాలెం, పాపిరెడ్డిపల్లి, జిఎంఆర్‌పురం, కమ్మపల్లి గ్రామాలలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీని వలన సుమారు 15 గ్రామాలకు పైగా రాకపోకలు అంతరాయం కలిగింది. కొన్ని గ్రామాలలో మూగజీవాలు వాగులు వంకలు దాటలేక, పశు గ్రాసం దొరక్క పస్తులు ఉన్నాయని పాడిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వెదురుకుప్పం: మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. వర్షాలకు పూర్తిగా నిండిన చెరువుల నుంచి మొరవలు పోతున్నాయి. మండలంలోని 25 గ్రామ పంచాయతీలో ఉన్న చెరువులో అన్ని పూర్తిగా నిండి మొరవ పారుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చెరువులు కళకళలాడాలి : ఏఈ



కార్వేటినగరం: కుశస్థలీ నదిపై నిర్మాణం చేపట్టిన కష్ణాపురం జలాశయం నీటితో చెరువులు నిండి నిత్యం కళకళలాడే విధంగా చూడాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ఆదేశించినట్లు ఇరిగేషన్ ఏఈ రవీంద్రనాయక్ తెలిపారు. మంగళవారం ఆయన జలాశయం సందర్శన అనంతరం విలేకరులతో మాట్లాడారు. చుక్క నీటి బొట్టు వధా కాకుండా జలాశయం ఆయకట్టులోని 16 చెరువులను నింపి నిత్యం కళకళలాడే విధంగా చూడాలని ఆదేశించినట్లు ఏఈ వివరించారు. ఇప్పటి వరకు జలాశయంలో 150 ఎంసీఎఫ్ నీరు చేరిందని, జలాశయం ఎగువ ప్రాంతాల నుంచి 200 క్యూసెక్కుల నీరు చేరుతున్నాయని జలాశయం పూర్తి స్థాయిలో నిండిన తరువాత గేట్ల ద్వారా కుశస్థలీనదిలోకి విడుదల చేస్తామని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు కుడి, ఎడమ కాలువల ద్వారా మాత్రమే నీటిని విడుదల చేసేందుకు కుడి, ఎడమ కాలువను మరమ్మతు చేసి నీటిని విడుదల చేసినట్టు పేర్కొన్నారు.

ఏనుగుల దాడిలో పశువుల కాపరి మృతి

ప్రజాశక్తి- పులిచెర్ల



ఏనుగుల దాడిలో మృతి చెందిన మస్తాన్

మండలం ఎర్రపాపిరెడ్డి గారిపల్లి పంచాయతీ గేటుకాడ బెస్తపల్లి సమీపంలో మంగళవారం సాయంత్రం ఏనుగుల దాడిలో పశువుల కాపరి మతి చెందారు. ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రపాపిరెడ్డి గారిపల్లికి చెందిన మస్తాన్(35) పశు వులను మేపుకునేందుకు గ్రామానికి సమీపంలో ఉన్న కష్ణమ్మ చెరువు వద్దకు వెళ్లాడు. అక్కడే సంచరిస్తున్న ఎనిమిది ఏనుగుల గుంపు ఒక్కసారిగా మస్తాన్‌పై దాడి చేయడంతో మస్తాన్ అక్కడికక్కడే మతిచెందాడు. స్థానికులు గుర్తించి కల్లూరు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డి మస్తాన్ మతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గ్రామాల్లో ఏనుగుల సంచారం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లె గ్రామంలో అర్ధరాత్రి మూడు ఏనుగులు సంచరించారు. ప్రహరీ గోడను, ఇనుప గేటు ధ్వంసం చేశాయి. గ్రామం మొత్తం మూడుసార్లు తిరుగాడిన ఏనుగులు తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో గ్రామానికి సమీపంలోని ఇద్దరు రైతుల వరిపైరు తొక్కుకుంటూ అటవీ ప్రాంతంలోకి వెళ్లాయి. ఏనుగులు పొలాలను వదిలి గ్రామాలపై పడ్డాయని, ఏసమయంలో ఎటు నుంచి దాడులు చేస్తాయో అని గ్రామస్తులు భయాందోళనలతో బయటకు రాని పరిస్థితి నెలకొంది. మండలంలో తుపాను కారణంగా వరి పైరుకు తీవ్ర నష్టం వాటిల్లిందని, అటు తుపానుతో నష్టం ఇటు ఏనుగులతో పూర్తిగా పంటలను నష్టపోతున్నామని రైతులు వాపోయారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పంటనష్టం వివరాలు సేకరించాలని, అటవీశాఖ సిబ్బంది ఏనుగుల సంచారం కదలికలపై రైతులను అప్రమత్తం చేస్తూ పంటనష్టం జరిగిన రైతులకు పరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.





గ్రామంలో సంచరించిన ఏనుగుల జాడలు, వరి పైరును తొక్కిన ఏనుగులు

- నాణ్యత నామమాత్రం
- నాసిరకంగా అంతర్ రాష్ట్ర రహదారి పనులు
- రూ.45 లక్షలు మట్టిపాలు?



ప్రశ్నార్థకంగా పనులు

ప్రజాశక్తి- చిత్తూరు

ఈ ఫోటోలు కనిపిస్తున్న దశ్యం యాదమరి మండలం మార్లబండ క్రాస్ చిత్తూరు- గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి. ఈ రహదారికి రెండు నెలల క్రితం తారు రోడ్డు వేసి మరమ్మతులు చేపట్టారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో వేసిన రెండు నెలలకి ప్రస్తుతం రోడ్డు ఇప్పుడు ఇలా భారీ గోతుల మయమైంది.



(పైఫొటోలో) రెండు నెలల క్రితం ఈ రోడ్డు వేశారు నూతనంగా ఇప్పుడు ఇలా ఉంది

చిత్తూరు- గుడియాత్తం రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం రూ.45లక్షల మంజూరు చేసి మరమ్మతులు చేపట్టింది. మరమ్మతులు చేపట్టిన రెండు నెలలకి ప్రస్తుతం అంతర్రాష్ట్ర రహదారి గతంలో ఉన్న దారికంటే అధ్వానంగా తయారై, అసలు ప్రయాణించడానికికే వీలులేనంత దారుణస్థితికి చేరింది. దీంతో రోడ్డు వేయడానికి మంజూరైన రూ.45 లక్షలు మట్టి పాలయ్యింది. ప్రజలపై ప్రభుత్వం వేసే ప్రతి పన్నును ప్రజలు కష్టపడి కడుతుంటే ఆ ప్రజాధనంతో పదికాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాల్సిన అధికారులు పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ నాసిరకం పనులు చేస్తున్న తమకేమన్నట్టు మిన్నకుండిపోతున్నారు. ఇటు అధికారులకు అటు ప్రజాప్రతినిధులకు పనులు పది కాలాలపాటు ఉండేలా చేయాలన్న చిత్తశుద్ధి లేకుండా పోయింది. అధికారులు కాంట్రాక్టర్లు లెక్కలేసుకొని మరి నాసిరకం పనులు చేసి జేబులు నింపుకోవడమే నిత్యకత్యమైంది. ఏగ్రామీణ రహదారిని చూసిన ఈ సత్యం బోధపడుతుంది. ఇది ఎక్కడో కాదు జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న యాదమరి మండలంలో చిత్తూరు గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారిని చూస్తే అర్థమవుతుంది. రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం రూ.45లక్షల వ్యయంతో టెండర్లు పిలిచింది.

యాదమరి మండలం జోడి చింతల పోలీస్‌స్టేషన్ నుండి కనికాపురం చెక్‌పోస్ట్ వరకు రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో రోడ్డు పనులు చేపట్టాల్సి ఉంది. కాంట్రాక్ట్ దక్కించుకున్న గుత్తేదారు పనులు చేపట్టారు. పది కిలోమీటర్లు చేయాల్సిన కాంట్రాక్టర్ జోడి చింతల నుండి కాశిరాల వరకు మూడు కిలోమీటర్లు మాత్రమే తారురోడ్డు గుంతలకు ప్యాచ్ వర్కు చేసి చేతులు దులుపుకున్నారు. ఈ రోడ్డు వేసి రెండు నెలలు కాకమునుపే తారు రోడ్డు ప్యాచ్ వర్క్‌లు పూర్తిగా లేచిపోయి గుంతలమయమ్యాయి. కాశిరాల నుండి కనికాపురం బార్డర్ వరకు గ్రావెల్ మిక్సర్‌తో రోడ్లల్లో గుంతలను పూడ్చి చేతులు దులుపుకున్నారు. ఈ వేసిన మూడు కిలోమీటర్ల తారు ప్యాచ్‌వర్కు పూర్తిగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్లు దెబ్బతిని గుంతలమయమైంది. రోడ్డు వేసే క్రమంలో నాణ్యత ప్రమాణాలు పూర్తిగా పాటించకపోవడంతోనే వేసిన రెండు నెలలకే రోడ్ల పరిస్థితి ఇంత దారుణంగా తయారైందని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. రోడ్ల పనులను పర్యవేక్షించాల్సిన ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై, కమిషన్లు తీసుకొని నాణ్యతకు తిలోదకాలు వదిలేసారని, గత నెలలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆర్ అండ్ బి ఏఈపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పది కిలోమీటర్ల పొడవున ప్యాచ్‌వర్క్ వేయాల్సిన అధికారులు మూడు కిలోమీటర్ల వరకే వేసి ఎందుకు ఆపేసారని నిలదీశారు. ఆర్‌అండ్ బి ఏఈ స్పందిస్తూ నిధులు ఉన్న వరకు మాత్రమే రోడ్డు వేశామని సమాధానం ఇచ్చారు. పది కిలోమీటర్ల రోడ్డు పొడవునా భారీ గుంతలు ఉండడంతో వాహనదారులు ప్రతిరోజు ప్రమాదాలభారిన పడుతున్నారు. తమిళనాడుకు వెళ్లే వాహనాలు గోతుల్లో ఇరుక్కొని సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈరోడ్లగుండా రాత్రుల్లో ప్రయాణించాలంటేనే వాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన రోడ్డు వేసి రెండు నెలలు తిరక్కముందే రోడ్డులో భారీ గోతులుగా తయారై రూ.45లక్షల ప్రజాధనం మట్టిపాలయ్యింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి అంతర్రాష్ట్ర రహదారి మరమ్మతు పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి


సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్



యాదమరి గుడియాత్తం అంతరాష్ట్ర రోడ్డు మరమ్మతులు చేయాలని సిపిఎం, అఖిలపక్షం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా రూ.45లక్షలు నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టారు. చేపట్టిన పనులు నాసిరకంగా ఉండడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మొత్తం పాడైపోయింది. పోరాటం చేసి సాధించిన నిధులు కూడా మట్టిపాలు చేసే విధంగా కాంట్రాక్టర్ వ్యవహరించడం దారుణం. దీనిని పర్యవేక్షించిన అధికారులుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సక్రమంగా పర్యవేక్షణ చేసి ఉంటే కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డు మరమ్మతులు చేసే వారు కాదు కదా ఆయన ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు, క్వాలిటీ అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి.

యుటిఎఫ్ జిల్లా కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) చిత్తూరు జిల్లా నూతన కమిటీ ఎన్నికల అధికారి యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి నిర్వహించారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ఎం.సోమశేఖర్ నాయుడు (ఐరాల), ప్రధాన కార్యదర్శి ఎన్.మణిగండన్ (విజయపురం), గౌరవ అధ్యక్షులు పి.సుధాకర్‌రెడ్డి (తవణంపల్లి మండలం), సహాధ్యక్షులు పిఆర్.మునిరత్నం (నగరి మండలం), ఎస్.రెహానా బేగం (యాదమరి), కోశాధికారి కె.ప్రసన్న కుమార్ (గంగవరం), కార్యదర్శులు సి.జగన్మోహన్ రెడ్డి (చౌడేపల్లి), ఏ.కష్ణమూర్తి (పలమనేరు), కె.రెడ్డెప్ప నాయుడు (పూతలపట్టు), గాలి సురేష్ (కుప్పం), టి.దక్షిణామూర్తి (రామకుప్పం), డి.ఏకాంబరం (ఐరాల), బి.ఈశ్వర్ మహేంద్ర (పులిచెర్ల), కె.సరిత (బంగారుపాల్యం), ఎం.పార్థసారథి (పెనుమూరు), పి.సురేష్ (యాదమరి), కె.గణేష్ కుమార్ (గంగాధర నెల్లూరు) రాష్ట్రకౌన్సిలర్స్ జీవి రమణ (జిల్లాకేంద్రం), సిపి.ప్రకాష్ (బైరెడ్డిపల్లి), దీనావతి (ఎస్ఆర్‌పురం), ఎస్‌పి.బాషా (పూతలపట్టు), జీసికే ప్రసాద్ (సోమల), ఆడిట్ కమిటీ కన్వీనర్ పిసి.బాబు (గంగవరం), ఎస్.ధనుంజయ రాజు (బంగారుపాళ్యం), కె.వంశీకష్ణ (విజయపురం), వి.సాధన కుమార్ (ఎస్ఆర్ పురం), కె.జయరాజ్ (గుడిపల్లి), కె.వెంకటేష్ (కార్వేటినగరం), డి.రవీంద్రబాబు (నగిరి), మహిళా సబ్‌కమిటీ కన్వీనర్ కె.జ్యోతి (కార్వేటినగరం), అకడమిక్ సెల్‌కమిటీ సి.వెంకటేశ్వరరెడ్డి యాదవ్ (పెద్దపంజాణి), సిపిఎస్ సబ్‌కమిటీ కన్వీనర్ ఎన్.శశికుమార్ (బైరెడ్డిపల్లి) ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ ఎంవి.రమణ (పెద్దపంజాణి), సోషల్ మీడియా కన్వీనర్ ఎం.మోహన్ (బైరెడ్డిపల్లి), సాంస్కతిక కమిటీ కన్వీనర్ బివి.రమణ (శాంతీపురం) స్టడీసర్కిల్ పి.బిర్లానాయుడు (వి.కోట). ఈసందర్భంగా నూతన జిల్లా కమిటీ చిత్తూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం విశేషమైన కషిచేయాలని, హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ముందుకు వెళ్లాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.



ఎం. సోమశేఖర్ నాయుడు
యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు



ఎస్. మణికంఠ
యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

'ఆడుదాం ఆంధ్ర'లో

మహిళలు పాల్గొనేటట్లు చూడాలి: జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో మహిళలు పాల్గొనేటట్లు చూడాలని, ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి సచివాలయాల వద్ద డిస్ప్లే బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అసైన్మెంట్ భూముల వ్యవహారంలో సిసిఎల్ఏ నిబంధనలు పాటించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఎంఈఓలు, డిఆర్డిఏ సిబ్బందితో చిత్తూరు కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిస్ప్లే, బుక్‌లేట్‌లను ఇంకా చేర్చాల్సిన మండలాల్లో ఈ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈవోపీఆర్డీలు క్షేత్రస్థాయిలో అందేలా చూడాలన్నారు. ఆడుదాం -ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్లు బాగానే జరుగుతున్నాయని ఐదు రకాల రిజిస్ట్రేషన్‌ల లోనూ మహిళలు ఉండేటట్లు చూడాలని, తప్పనిసరిగా ఆ విధంగా ఉండేటట్లు ఎంఈఓలు, ఏపిఎంలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అసైన్మెంట్ భూములకు సంబంధించి సిసిఎల్ఏ వారు మార్గదర్శకాలను ఇవ్వడం జరిగిందని భూమిలేని వారందరికీ హక్కులు ఇచ్చే విధంగా చూడాలని, ఈవిషయంలో సీసీఎల్ఏ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి జంక్ ఓటర్లు, మల్టిపుల్ ఓట్లు ఇతర క్లెయిమ్‌లకు సంబంధించి ఎటువంటి పెండింగ్ లేకుండా సకాలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చేసే విధంగా చూసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియలు ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన



టమాటా పంటను పరిశీలిస్తున్న లక్ష్మీ ప్రసన్న

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, టమాట, బంగాళాదుంప, బంతి, చామంతి పూల తోటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై ఉద్యానఅధికారి లక్ష్మీ ప్రసూన రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం గడ్డూరు, అలపల్లి, మిట్టపల్లి గ్రామాలలోని టమాటా పంటలను పరిశీలించారు. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గడం వలన టమాటాకు ఆకుమచ్చ తెగులు, బూజు తెగులు, ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందని, అలాగే చామంతి, బంతి పూల తోటలకు మొగ్గకుల్లు నివారణకు క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాలని సూచించారు.

జైకా నిధులు ఏమయ్యాయి..?

కృష్ణాపురం జలాశయాన్ని పట్టించుకొని డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- కార్వేటినగరం: జిడి నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం కష్ణాపురం జలాశయన్ని మంగళవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొన్న యుగంధర్ సందర్శించారు. యుగంధర్ మాట్లాడుతూ అతి ప్రాచీన, విశిష్ట కలిగిన కష్ణాపురం జలాశయాన్ని ఆధునీకరణ చేయటానికి గత ప్రభుత్వంలో విడుదలైన రూ.35 కోట్లు జైక నిధులు ఏమయ్యా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తన మండలంలో ఉన్న ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కష్ణాపురం జలాశయాన్ని ఆధునికరణ చేసి ఉంటే ఎంతో అభివద్ధి చెందిందని తెలియజేశారు. 6250 ఎకరాలు ఆయకట్టు కలిగి 16 సిస్టం ట్యాంకులతో జలాశయం పూర్తిగా నిండితే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని పేర్కొన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీ ఎర్పాటు చేసి సరికొత్త ప్రజాప్రభుత్వంలో కష్ణాపురం జలాశయన్ని మరమ్మతులు చేసి రైతులు సర్వతో ముఖాభివృద్ధికి కృషిచేస్తామన్నారు. మండల అధ్యక్షులు శోభన్‌బాబు, యువజన ప్రధాన కార్యదర్శి చామండి, సురేష్, సురేష్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, భానుచంద్రారెడ్డి, రాజేష్, సూర్య నరసింహులు, సెల్వి, స్రవంతిరెడ్డి, కిరణ్మయి పాల్గొన్నారు.

ఆర్‌బికెలో నేల దినోత్సవ గ్రామసభ

ప్రజాశక్తి- సోమల

ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన రైతు భరోసా కేంద్రంలో రైతులతో గ్రామసభను వ్యవసాయ సిబ్బంది నిర్వహించారు. పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివ ప్రసాద్ మాట్లాడుతూ నేల, నీరు ఈ రెండు అనుసంధానమై మానవ మనుగడకు రైతుల వ్యవసాయ పద్ధతులకు ఎంతో దోహదపడతాయని, ఈ రెండింటిని కాపాడుకుంటూ జీవన ప్రమాణాలను పెంచుకుంటూ మనుగడ సాధించడమే మానవుల కర్తవ్యమని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ రైతులు సేంద్రీయ పద్ధతులలో వ్యవసాయ సాగు చేయడం ద్వారా నేల ఆరోగ్యంగా ఉంటూ అందులో పండే పంటలు తినడం ద్వారా మానవులు కూడా ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు.

గిరి పుత్రులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

తొట్టంబేడు : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి మంగళవారం 60కుటుంబాల గిరిజనుల ఆకలి తీర్చి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. తొట్టంబేడు మండలం బోనుపల్లె పంచాయతీలోని కొండ కింద గిరిజనకాలనీ వాసులు ఈ తుఫాను దెబ్బకు విలవిల్లాడారు. మూడురోజుల పాటు ఈ కాలనీ వాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నితీష్, నాగయ్య, రమేష్, వీరాస్వామి పాల్గొన్నారు.

పొరబాట్లుంటే సరిదిద్దుకుంటాం

: టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల అన్నప్రసాదం అత్యున్నత ప్రమాణాలతో అందిస్తున్నామని, ఏమైనా పొరబాట్లుంటే సరిదిద్దుకుంటామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఉడకని అన్నం పెట్టారంటూ భక్తులు తినకనే వెనుదిరగడంతో టిటిడి ఛైర్మన్ వివరణ ఇచ్చారు. దేశవ్యాప్తంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న ఆలయాల్లో టిటిడి ప్రథమస్థానంలో నిలుస్తోందన్నారు. కేవలం 15 మంది మాత్రమే మిగిలిన భక్తులను రెచ్చగొట్టేలా మాట్లాడటం అనుమానాలు కలిగిస్తోందన్నారు. స్వామివారి దగ్గర ప్రతి ఒక్కరూ సంయమనంతో ఉండాలన్నారు.

గిరిజనులకు పునరావాసం కల్పించాలి

బిఎన్ కండ్రిగ : కాటూరు పంచాయతీలోని ఓటివాని గిరిజనులకు వెంటనే పునరావాసం కల్పించాలని తెలుగుదేశం మండల ప్రెసిడెంట్ సుధాకర్ నాయుడు డిమాండ్ చేశారు. దాదాపు 1500 కుటుంబాలు ఉంటున్నాయని, తక్షణం వారికి నిత్యావసర సరుకులు అందించాలన్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ నాయకులు కత్తి రవి డిమాండ్ చేశారు.

ఓటరు నమోదు, సవరణ దరఖాస్తుల తనిఖీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రత్యేక ఓటర్ల నమోదు అవగాహన, సవరణ కార్యక్రమంలో భాగంగా అందిన ప్రతి దరఖాస్తును బిఎల్వోలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. నగరపాలక సంస్థ పరిధిలో పీహెచ్ వాడ, మంగసముద్రం పోలింగ్ కేంద్రాల పరిధిలో జరుగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాన్ని మంగళవారం ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ అరుణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత పోలింగ్ కేంద్రం పరిధిలో కొత్తగా ఓటుహక్కు నమోదు కోసం అందిన ఫారం- 6 దరఖాస్తులతో పాటు, ఫారం - 7, 8 దరఖాస్తులను సంబంధిత డోర్ నెంబర్లకు వెళ్లి తనిఖీ చేశారు. దరఖాస్తు చేసింది మీరేనా, డోర్ నెంబర్ సక్రమంగా ఉందా, ఈ సంతకాలు మీవేనా అని ఆరా తీశారు. కమిషనర్ మాట్లాడుతూ శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు, అవగాహన కార్యక్రమంలో భాగంగా అందిన దరఖాస్తులను బిఎల్వోలు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన చేయాలన్నారు. బిఎల్వోలు క్షేత్రపరిశీలన కార్యక్రమాన్ని సూపర్వైజర్ అధికారులు కచ్చితంగా తనిఖీ చేయాలన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ కోసం అందిన ఫారం 6, 7, 8 దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్లోడ్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని జీరో డోర్‌నెంబర్ ఓట్లు, ఒకే డోర్ నెంబర్లు 10కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవాటిని కచ్చితంగా ప్రత్యక్ష పరిశీలన చేసి సరైన రికార్డులతో సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన పారదర్శకంగా జరగాలని, తప్పులులేని తుది ఓటర్ల జాబితా తయారీకి అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సూపర్వైజర్ అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.





ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న నగర కమిషనర్
- ఓటరు నమోదుపై ప్రచార వాహనాలు

కొత్త ఓటరుగా నమోదుకు మరో 4 రోజులే అవకాశం

ఏఈఆర్వో, కమిషనర్

18, 19 సంవత్సరాల వయసు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం మరో నాలుగు రోజులు మాత్రమే ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ కోరారు. కొత్త ఓటర్లు నమోదు, తప్పులుంటే సరిదిద్దుకోవాలని అవగాహన కల్పించడంలో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విస్తతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆటోల్లో ఏర్పాటు చేసిన మైక్‌ల ద్వారా నగరంలో ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024లో భాగంగా జనవరి 1, 2024 18 సంవత్సరాల పూర్తయ్యే వారికి ఓటు హక్కు నమోదు కోసం ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించినట్లు వివరించారు. కొత్తగా ఓటుహక్కు నమోదు కోసం ఫారం-6 పూర్తిచేసి ధ్రువపత్రాలతో బిఎల్‌ఓకు అందించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆన్ లైన్ పోర్టల్ లోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని, ఈ విషయాన్ని గుర్తించి యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.

ఈవీఎంలపై అవగాహన కల్పించండి: జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కలెక్టరేట్‌కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులకు ఈవీఎంలపై అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈవీఎంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం వద్ద ఉన్న ఇంచార్జ్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వచ్చేవారికి అదేవిధంగా కలెక్టరేట్ సిబ్బందికి కూడా అవగాహన కల్పించాలని, ఆ విధంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కోసం చేసిన ఏర్పాటు గురించి జాయింట్ కలెక్టర్ ఆర్డీవోలను అడిగారు. డిఆర్ఓఎన్ రాజశేఖర్ పాల్గొన్నారు.



ఈవీఎంలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రతి పంటకు ఇన్సూరెన్స్ చేయాలి : జిల్లా వ్యవసాయ అధికారి



ఇన్సూరెన్స్ ప్రతినిధులతో మాట్లాడుతున్న మురళికృష్ణ

ప్రజాశక్తి- చిత్తూరు: రైతులు పండించిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ చేయాలని చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ కోరారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఖరీఫ్ 2023లో అందజేసే డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా, వాతావరణ ఆధారిత బీమా పంటకోత ప్రయోగాలు గురించి జిల్లా ప్రణాళిక విభాగం అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పంటకోత ప్రయోగాలకు సంబంధించిన ఫారం వన్, ఫారం టు నిర్దేశిస్తే సమయానికి క్షేత్రస్థాయి సిబ్బంది తమ అధికారులకు సమర్పించాలన్నారు. ఎంసీఐపి యాప్‌లో కూడా నమోదు చేయాలని ఆదేశించారు. పంటకోత ప్రయోగాల ఉమ్మడి పరిశీలన కొరకు ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ఇద్దరే ఉన్నందున వారి సంఖ్య పెంచాలని కోరారు. సమావేశంలో ఇన్సూరెన్స్ ప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు

టిడిపి ఇన్చార్జి డాక్టర్ విఎం.థామస్

ప్రజాశక్తి- వెదురుకుప్పం

మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఉపముఖ్యమంత్రి మరిచారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ గుర్తుచేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాస్థలాన్ని ఆయన పరిశీలించారు. జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడాకారులు ఉన్న వెదురుకుప్పంలో మినీ స్టేడియం ఏర్పాటుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి సమస్యల పరిష్కరించడం పట్ల దష్టి సారించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉపముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడానికి పరిమితమయ్యారే తప్ప నియోజకవర్గంలో రహదారులు, ఎన్నికల హామీలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని స్పష్టం చేశారు. టిడిపి మాజీ మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి, నియోజకవర్గ నాయకులు గుండయ్య, చంగల్‌రాయులు యాదవ్, బీగాల రమేష్, తిరుమలనాథ్, దామోదరం పాల్గొన్నారు.



వైయస్సార్ ఆరోగ్య యాప్‌లపై అవగాహన

ప్రజాశక్తి- యాదమరి: వైయస్సార్ ఆరోగ్య యాప్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలని యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ అన్నారు. మంగళవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తల నెలవారి సమావేశం సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు వైయస్సార్ ఆరోగ్యశ్రీ యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ యాప్‌ను ప్రతి ఒక్కరికి వారి మొబైల్ ఫోన్లలో ఇన్స్టాల్ చేసి ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ ఆరోగ్య పథకం కింద అందిస్తున్న వైద్యసేవలు ఈ పథకం కింద ఏఏ ఆసుపత్రుల్లో ఎలాంటి వైద్యచికిత్సలు పొందాలన్న విషయాలు పొందుపరిచి ఉన్నాయని వారికి వివరించారు. అలాగే సర్జరీ సంబంధించి కూడా ఈ యాప్‌ల ద్వారానే తెలుసుకోవచ్చని విషయాల్ని గ్రామీణ ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను వైద్యాధికారి, సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీపతి, అనసూయమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ప్రజాశక్తి- సదుం: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న మంగళవారం సదుం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారులు, బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు వచ్చిన క్లయిమ్స్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా బిఎల్‌ఓలకు తగిన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎన్నికల అధికారులు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక సిఎస్‌ఐ టౌన్ చర్చి ఆవరణంలో క్రైస్తవ పుస్తక ప్రదర్శనను నగర మేయర్ అముదా మంగళవారం ప్రారంభించారు. బైబిల్ ఆత్మీయ పుస్తక ప్రదర్శన పేరుతో నిర్వహిస్తున్న ఈకార్యక్రమం ఈనెల 10వ తేదీ వరకు జరుగుతుందని, దీనిని క్రైస్తవ సోదరులు అందరూ ఉపయోగించుకొని ఆత్మీయంగా ఎదగాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఇరువారం సిఎస్‌ఐ చర్చ్ పాస్టర్ ఇమాన్యుయల్, సిఎస్‌ఐ టౌన్ చర్చ్ పాస్టర్ డాల్విన్, ఎల్‌ఈఎఫ్ చర్చ్ ఫాస్టర్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన వీక్షిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమంను కటికపల్లి సచివాలయంలో డీకే మర్రిపల్లి, కటికపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కష్ణయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అందించిన 17రకాల పథకాలను డిస్ప్లే వీడియో ప్రదర్శించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. హౌసింగ్ ఏఈ శ్రీధర్, మండల విద్యాధికారి అరుణాచలం, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

శైలేష్ చక్రవర్తి జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైసిపి రాష్ట్ర నాయకులు రెడ్డెమ్మ కష్ణమూర్తి తనయుడు మొగసాల శైలేష్ చక్రవర్తి జన్మదిన వేడుకలు నాయకులు ఘనం నిర్వహించారు. మంగళవారం వైస్ఎంపీపీలు నారాయణ స్వామి, రూపా జైకుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు శైలేష్ చక్రవర్తి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు.

నేల, నీరు జీవవైవిధ్యానికి ఎంతో అవసరం

- ఎస్వీ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్
- ఘనంగా ప్రపంచ మృత్తికా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-క్యాంపస్: జీవవైవిధ్యానికి నేల, నీరు ఎంతో అవసరం అని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ మాట్లాడుతూ ప్రపంచ మృత్తికా దినోత్సవ థీమ్ "సాయిల్ అండ్ వాటర్ : ఎ సోర్స్ ఆఫ్ లైఫ్" అని తెలిపి నేల, నీరు జీవవైవిధ్యానికి,పంటలకు ఎంతో అవసరమైనవని, నేల ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యకరమైన పంటలను తద్వారా ఆరోగ్యకరమైన, పోషక విలువలు కలిగిన పంట ఉత్పత్తులను పొందగలమని సూచించారు. నేల ఆరోగ్యాన్ని, నీటిని సంరక్షించుకోవాలని తెలిపారు. మృత్తికా విభాగపు ఇంచార్జ్ హెడ్ డాక్టర్ జి.పి.లీలావతి మాట్లాడుతూ సుస్థిర నేల యాజమాన్యం వలన నేలసారం, ఆరోగ్యం, వ్యవసాయానికి నీటి లభ్యత పెరుగుతుందని, వాతావరణంలో జరిగే మార్పులను తగ్గించవచ్చని తెలిపారు. అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగపు హెడ్ డాక్టర్ ఎం.వి.రమణ మాట్లాడుతూ నేల పరిరక్షణ వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. కీటక విభాగపు హెడ్ డాక్టర్ కె.మంజుల సేంద్రీయ వ్యవసాయం వలన నేల సారవంతాన్ని, రైతు నేస్తాలైన వానపాముల సంఖ్యను మెరుగుపం చవచ్చు అని వివరించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ బహుమతులను ప్రదానం చేశారు.

మొక్కలు నాటి.. ఆవశ్యకత చాటి చెప్పి

ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా ఎస్వీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాశ్‌బాబు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విభాగాల సహకారంతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నేల, నీరే జీవరాశి అంతటికీ జీవనాధారం' అని, మానవాళికి అత్యధిక ఆహారాన్ని అందిస్తున్న నేలను పరిరక్షించుకోవాలని, నీటిని పొదుపుగా వాడి నీటి సంరక్షణా యాజమాన్య పద్ధతుల ద్వారా భావితరాలకు నీటిని అందించాలని పిలుపనిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.ప్రియ వర్ధన్‌బాబు, వై.గంగాధర్ రావు, కె.కృష్ణకిశోర్, పి.రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్లు



మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

సూపర్ సిక్స్‌తో.. అన్ని వర్గాలకు మేలు

- పుత్తూరు టీడీపీ అధ్యక్షులు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్

తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల మిని మ్యానిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు జీవరత్నంనాయుడు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని 77వ బూత్‌లో "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాధవనాయుడు, గోపిఆచ్చారి, కన్నన్, ప్రభాకర్ రెడ్డి, ధనశేఖర్‌ఆచ్చారి, ప్రసాద్, నాగేష బాబు, మురళిరెడ్డి, ప్రకాష్, ఆనందా, శిరీష తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

నాశిరకంగా శ్రీవారి అన్నప్రసాదం : నవీన్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే సూక్తి టిటిడికి వర్తించదా అని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. తిరుమల అన్నప్రసాదం నాశిరకంగా వడ్డించడం ఏంటని మండిపడ్డారు. సోషల్‌మీడియాలో అన్నప్రసాదం నాశిరకంగా ఉందని ప్రచారం జరగడంతో పై విధంగా స్పందించారు. రోం నగరం తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయిస్తున్నట్లు తిరుమల తరిగొండ వెంగమాంబ కాంప్లెక్స్‌లో అన్నప్రసాదం తినడానికి వీల్లేకుండా చాలా దారుణంగా ఉందని భక్తులు సిబ్బందిని నిలదీస్తున్నారని, సంబంధిత శాఖ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. నాణ్యత లేని బియ్యం వల్లే అన్నప్రసాదం నాశిరకంగా ఉంటోందన్నారు. టిటిడి ఈవో జవహర్‌రెడ్డి బదిలీ అయ్యి పదేళ్లయినా రెగ్యులర్ ఈవోను నియమించకపోవడంపై ప్రశ్నిస్తున్నా ఎందుకు మౌనంగా ఉంటున్నారన్నారు.

9న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి వార్షికోత్సవం

ప్రజాశక్తి- గంగవరం: ఈనెల 9వ తేదీ శనివారం తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి 11వ తెలుగు సాహితీ సాంస్కతిక సమితి వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ సంస్థ నిర్వాహకులు పి.తులసినాథం నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పలమనేరులోని కళామందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 15 మందిని సత్కరించడంతోపాటు వివిధ పోటీలలో గెలుపొందిన 50మంది విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందిస్తామని తెలిపారు.

నేడు ఎస్వీయూలో ధర్మనిధి ఉపన్యాసం

ప్రజాశక్తి-క్యాంపస్:

ఎస్వీయూలో ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలుగు విభాగాధిపతి ఆచార్య రాజేశ్వరమ్మ ఓ ప్రకటన తెలిపారు. బుధవారం 10.30గంటలకు సెనేట్ హాల్లో కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. "ఆధునిక సాహిత్య విమర్శ -దృక్పథాలు" అనే అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు జి.అరుణకుమారి ప్రసంగిస్తారని ప్రకటనలో తెలిపారు.

అన్ని రంగాల్లో మహిళలదే ముఖ్య పాత్ర

- జాతీయ సదుస్సులో వైస్ ఛాన్సలర్ డి.భారతి



ప్రజాశక్తి-క్యాంపస్: అన్ని రంగాల్లో మహిళలే ముఖ్య పాత్ర పోషిస్తున్నారని వైస్ ఛాన్సలర్ డి.భారతి అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో "సుస్థిర భవిష్యత్తు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీలో మహిళలు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ మంగళవారం ముగిసింది. ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ డి.భారతి పాల్గొని ప్రసంగించారు. ఎస్పీఎంవీవీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ.ఎ.శ్రీదేవి సెమినార్ నివేదికను సమర్పించారు. మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామమూర్తి పరిశోధనలో సుస్థిరత ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఎస్పీ ఎంవీవీ రిజిస్ట్రార్ ఎన్.రజనీ తన ప్రసంగంలో మహిళల జీవితంలో ఎదురయ్యే అవరోధాలు, వాటిని అధిగమించి వృత్తిపరమైన జీవితంలో ఎలా రాణించాలో వివరించారు. ఐఎస్‌సిఎ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.భూపతినాయుడు సైన్స్ అండ్ టెక్నాలజీలో మహిళల ఆవశ్యకతను తెలిపారు. డా.చెంద్రాయుడు గ్రీన్ టెక్నాలజీ గురించి, సుస్థిర భవిష్యత్‌లో గ్రీన్ టెక్నాలజీ పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పి.జోస్నా, డాక్టర్ కె.పూర్ణచంద్రరావు, ఆర్.జయ మాధురి, బి.కిశోరి, డాక్టర్ జి.శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ మరమ్మతులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తుపాను ప్రభావంతో భారీ గాలి వర్షం కారణంగా చంద్రగిరి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ స్థంబాలు ట్రాన్ఫార్మర్లు విద్యుత్ కేబుల్స్ దెబ్బతినడంతో విద్యుత్ శాఖ ఈఈ వాసురెడ్డి ఆదేశాలతో ఏఇ నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మ తులు చేపట్టారు. మంగళవారం చంద్రగిరి సబ్ స్టేషన్ పరిధిలోని శానంబట్ల, రంగంపేట, చంద్ర గిరి పట్టణం, పిచ్చినాయుడుపల్లి, పనపాకం బొప్ప రాజుపల్లి పంచాయతీలలో దెబ్బతిన్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE , CHITTOOR
I.A.No.70 /2023
O.S.No. 127 /2017

Between:
Puthalpattu Tej Kumar ... PetitionerPlaintiff
And:
P.Jayachandra Reddy & Others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS

1.E.Vasu, S/o Late E.Kesavan, Hindu, aged about 45 years, RTC Conductor, Tirupati, R/at D.No.16-18, Gudipalli, Gudipalli HW, Polakala Post, Irala Mandal,Chittoor District.**(R-23)**
2. P.Samanthamma, W/o Late P.R.Prabhakar Reddy, Hindu,aged bout 62 years,House Wife**(R37)**
3.P.Prasad Reddy, S/o Late P.R.Prabhakar Reddy, Hindu aged about 40 years, private employee**(R38)**
4.R.Lakshmi, D/o Late P.R.Prabhakar Reddy, Hindu, aged about 37years,House-wife**(R39)**
No.2 to 4 are residing at Pedda Kothur Village,Murakambattu Post, Chittoor Mandal and District.**(R39)**
5.P.Gurrappa Naidu, S/o Late P.Doraswamy Naidu,Hindu,aged about 60 years,cultivation, residing at Pathipativaripalli Village, Polaka Post, Irala Mandal,Chittoor District**(R40)**

Sirs/Madams, Whereas the above petitioner filed the above **IA No.70 of 2023** for impleading you as proposed defendants in the above suit. The above said interlocutory application stands posted to **18-12-2023** for your notice and appearance before the said court, please be present at about **10-30 AM** on the said date either in person ,or through an Advocate failing which, the matter will be decided in your absence.
Hearing Date : 18-12-2023

Sd/-D.JANARDHAN REDDY
Advocate,Chittoor